

పెద్దపల్లి : ప్రచారంలో ఆప్యాయంగా హత్తుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ పాలనలో ప్రగతిపథం

- ప్రతి పక్ష పార్టీల డిపాజిట్ గల్లంతే
- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెద్దపల్లి, అక్టోబర్13: స్వరాష్ట్రంలో పెద్దపల్లి నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి అభివృద్ధి ప్రధాత, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదిస్తే పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలోని 29వ వార్డు పరిధి కూరగాయల మార్కెట్, జెండా చౌరస్తాలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరించారు. బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. కూరగాయల మార్కెట్‌లో ప్రచారం చేస్తూ హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల సమస్యలను తెలుసుకున్నారు. ఓ టిఫిన్ సెంటర్‌లో ఇడ్లీ వేసి ఓటు అభ్యర్థించారు. పెద్దపల్లి పట్టణాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకుంటామని ఈ సందర్భంగా పలువురు తెలిపారు. ప్రతి పక్ష పార్టీల నాయకులు పెద్దపల్లిలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కావాలనే బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ పేర్కొనానరు. నూతనంగా నిర్మితమవుతున్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ దాదాపుగా పూర్తయ్యిందని, పాత మార్కెట్‌ను కూడా ఆధునీకరిస్తామని చెప్పారు. పాత, కొత్త మార్కెట్లలో వ్యాపారం చేసుకోవచ్చని సూచించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మొబిన్, ఇల్లందుల కృష్ణమూర్తి, నాంసాని సరేశ్, గాదె మాధవి, లైశెట్టి భిక్షపతి, పెద్ది వెంకటేశ్, స్వామి, ఫహీం, చంద్రమౌళి, సంతోష్, తబ్రేజ్ పాల్గొన్నారు.

**సుల్తానాబాద్ పట్టణంలో..**

సుల్తానాబాద్, అక్టోబర్ 13 : పట్టణంలోని సుభాష్ నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతా రమేశ్ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీతో ముందుకు వస్తున్నారని దయ్యబట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు పసెడ్ల సంపత్, తిప్పారపు దయాకర్, ముత్యాలు, ఎల్‌రావు, న్యాతరి ప్రభాకర్, గెల్లు మనోహర్, దినేశ్, ఎస్సీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ ఆరెపల్లి రాకేష్, బీఆర్ఎస్ నాయకులున్నారు.

**సల్తానాబాద్ మండలంలో..**

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్13: సుల్తానాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి నారాయణపూర్‌లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, సర్పంచులు మూల స్వరూప-రాజేశంగౌడ్, వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్, పన్నాల స్వరూప-తిరుపతి, ఎరుకొండ రమేశ్‌గౌడ్, దేవరనేని సాగర్‌రావు, ఆర్నకొండ రాజు, కొయ్యడ స్వప్న-అరుణ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్13: పెద్దం పేట, గంగారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మవద్దని, బీఆర్ఎస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ నిదాన పురం దేవయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, అక్టోబర్ 13 : పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పెద్దాపూర్, కుమ్మరికుంట పరిధి గొల్లపల్లెలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు తొగరు శ్రీనివాస్, దొంత తేజ, కొప్పుల శ్రీధర్, పూరెల్లి గంగయ్య, మద్దెల నరేశ్, గడ్డమీద శ్రీనివాస్, కొప్పుల అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేస్తున్న వారిని గెలిపించండి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి: జూపల్లి తిరుమల్‌రావుకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 13: అహర్నిశలు ప్రజా సంక్షేమ కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీ కావాలా....మోసపూరిత వాగ్ధానాలతో అధికారమే ధ్యేయంగా వస్తున్న కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజలు ఆలోచించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కాపులపల్లి, కనగర్తిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారానికి వచ్చిన దాసరికి మహిళలు మంగళహారతులు, డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఎంత గోసపెట్టుకున్నరో ఒక్కసారి గుర్తు చేసుకోవాలనారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనింవాస్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, దాసరి చంద్రారెడ్డి, సర్పంచ్‌లు గోపు కవిత,శ్రీనివాస్, పర్స స్వప్న, అశోక్, ఉప సర్పంచ్ అశోక్, గ్రామ శాఖల అధ్యక్షులు మడుపు రాజిరెడ్డి, చంద్రమౌళి, శారద, తిరుపతిరెడ్డి, మహేందర్, రవి, రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దాసరిని కలిసిన రవీందర్ సింగ్**

పెద్దపల్లి, అక్టోబర్13: పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ క్యాంపెయినింగ్ ఇన్‌చార్జి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్ధార్ రవీందర్ సింగ్ శుక్రవారం పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిస్థితులు, పెద్దపల్లిలో పార్టీ గెలుపునకు తీసుకోవాల్సిన చర్యలపై రవీందర్‌సింగ్ చర్చించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు పురం ప్రేమ్ చందర్‌రావు, రమేశ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

**సొంతగూటికి తిరుమల్‌రావు**

సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్‌రావు తిరిగి గులాబీ పార్టీలో చేశారు. 11న కాంగ్రెస్‌లో చేరిన ఆయన 48 గంటలు గడవక ముందే మళ్లీ బీఆర్ఎస్‌లోకి వచ్చారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తన నివాసంలో తిరుమల్ రావుకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సుల్తానాబాద్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక-శ్రీనివాస్, వైస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, గరిగంటి కుమార్‌బాబు ఉన్నారు.



కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జూలపల్లి : బొట్టు పెట్టి ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి, నాయకులు



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తన్న బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ని విమర్శించే ఊరుకోం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్13: ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. పెద్దరాత్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గొడుగు మల్లేశ్ మాట్లాడారు. పెద్దరాత్‌పల్లికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఎమ్మెల్యే దాసరి పై లేనిపోని ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. గ్రామంలో రూ. 2.43 కోట్లతో రోడ్డు వేయించిన ఘనత ఎమ్మెల్యే దాసరికే దక్కిందన్నారు. మిషన్ కాకతీయ పథకంలో గ్రామంలోని పూడిక తీయించడం వల్ల చెరువుల్లో పుష్కలంగా నీళ్లుండి మత్తడి దుంకుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయరమణారావుకు ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో మాజీ సర్పంచ్ రావిశెట్టి సారయ్య, నాయకులు కుంట శ్రీకాంత్, పులి సాగర్‌రెడ్డి, ఆషాడపు కొమురయ్య, కొట్టె సంపత్, తాత రాజకొమురయ్య తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## నేడు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పర్యటన

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్13:మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శనివారం పర్యటించనున్నారని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉదయం 8 గంటలకు మంచరామి గ్రామం అనంతరం తొగర్రాయి గ్రామానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇంటింటా తిరిగి ప్రచారం చేస్తారని వారు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు కదంబాపూర్, గట్టెపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తారని వివరించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.